**జరిగిన కథ :** మణిసిద్ధుడనే సన్యాసి కాశీయాత్రకు వెళ్తూ.. తోడుగా వచ్చిన గోపాలకునికి మజిలీల్లో చెప్పిన కథలే కాశీమజిలీ కథలు.
వీటిని 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు 12 భాగాలుగా రచించారు. పాటలీపుత్ర నగరాన్ని గురించి రాసిన 11వ భాగం కథలో..
పుత్రకుడు అవ్వతో చెప్పినట్లుగా కనిపించే కథ ఇది.




అనుసృజన: **నేతి సూర్యనారాయణ శర్మ**



# కల నిజమాయెనా..

ప్రతిష్ఠానపురంలో దేవదర్శనుడు అనే సోమయాజి ఉండేవాడు. ఆయనకు సంతానం లేదు. నిరంతరం అగ్ని ఆరాధన చేస్తుండేవాడు. ఒకనాడు అతను వేకువజామున లేచి హోమశాలకు వెళ్లగా.. దక్షిణాగ్ని పక్కగా నీరునింపి ఉంచిన బంగారపు కలశంమీద మెత్తటి పొత్తిళ్లలో ఒక శిశువు చిరునవ్వులు ఒలికిస్తూ కనిపించాడు. సోమయాజి ఆశ్చర్యంతో, ఆనందంతో ఆ పిల్లవాణ్ని ఎత్తుకుని, సోమిదమ్మకు అప్పగించాడు.

ఆ పిల్లవానికి శ్రీదర్శనుడని పేరుపెట్టి అల్లారుముద్దుగా పెంచసాగారు. శ్రీదర్శనుడికి చిన్నతనం నుంచి ఆటలంటే మోజు. చదువు తలకెక్కేది కాదు. జూదమంటే లోకం మరిచిపోయేవాడు. పాచికలు వేయడంలో తనంతవాడు లేడని గర్వపడుతుండేవాడు. కొద్దోగొప్పో వ్యాయామం నేర్చాడు. క్రమంగా శ్రీదర్శనుడికి యవ్వనం ప్రవేశించింది.

కుమారుడికి పెళ్లిసంబంధం కోసం వెతుకుతూ.. ఒకసారి ప్రయాగ వెళ్లిన సోమయాజిని నీటిలో మొసలి లాక్కుపోయింది. ఆ వార్త తెలిసిన సోమిదమ్మ తానూ దేహత్యాగం చేసింది.

తల్లిదండ్రులు గతించిన తరువాత శ్రీదర్శనుణ్ని ఆటంక పరిచేవారు లేకపోయారు. ఇంటినే జూదశాలగా మార్చేశాడు. అన్ని దేశాలనుంచి జూదరులు ఆ ఇంటికి వచ్చి, రాత్రింబవళ్లు ఆడుతుండేవారు. క్రమంగా శ్రీదర్శనుడి ఆస్తి మొత్తం జూదరుల పాలైంది. ఇంటితో సహా సమస్తమూ కోల్పోయాడు. కట్టుబట్టలు తప్ప మరేమీ మిగలని శ్రీదర్శనుడు.. ఒకనాడు వ్యసనాన్ని మానుకోలేక ఉత్తరీయాన్ని ఒడ్డి పందెం కాశాడు. చివరికి అది కూడా పోయింది. కట్టిన వస్త్రమేమో చిరుగులు పట్టింది. ఇప్పుడు ఉపవస్త్రం కూడా లేదు. ఆ అవతారంలో నగరంలో తిరగడానికి సిగ్గుపడ్డాడు.

అప్పుడిక శ్రీదర్శనుడికి జ్ఞానోదయం అయింది.

'ఆహా! ఇలా నన్ను చూసి సాటివారు మొఖంమీదే ఉమ్మేస్తారు. ఇక బతికి ఉండటం కంటే మరణించడమే మేలు' అనుకుంటూ.. ఆనాడు భోజనానికి కూడా ఎక్కడికీ వెళ్లకుండా ఆ గదిలోనే కూర్చుండిపోయాడు.

తోటి జూదరులు కొందరు భోజనం తెచ్చి తినమన్నారు. కానీ అతను ఒప్పుకోలేదు. నిరాహారంగా కూర్చుండిపోయాడు. అతని మంకుపట్టును ఎవరూ మాన్పలేకపోయారు. చివరికి శ్రీదర్శనుడి బాల్యస్నేహితుడైన ముఖరకుడు పూనుకున్నాడు.

''మిత్రమా! జరిగిందేదో జరిగింది. పోదాం పద.. కొద్దిగా ఎంగిలి పడుదువు గానీ'' అన్నాడు.

కానీ శ్రీదర్శనుడు అంగీకరించలేదు. అప్పుడు..

''మిత్రమా! నీ మంకుపట్టు విడిపించేందుకు నేనో కథ చెబుతాను ఆలకించు..'' అంటూ ముఖరకుడు ఇలా చెప్పడం మొదలుపెట్టాడు.

* * *

భూమికి తిలకం వంటిది.. లక్ష్మీ సరస్వతులకు శాశ్వత నివాస స్థానమైనది కాశ్మీరదేశం. ఆ దేశానికి రాజధాని శ్రీనగరం. వితస్తానదీ తీరంలో నివసించడానికి దేవతలందరూ ఇష్టపడతారు. అటువంటి శ్రీనగరాన్ని భూనందనుడనే రాజు పాలిస్తున్నాడు.

ఆయన గొప్ప విష్ణుభక్తుడు. ఒక ద్వాదశినాడు ఆయన విష్ణువును ఆరాధించి, ధ్యానంలోనే నిద్రలోకి జారుకున్నాడు. స్వప్నంలో ఆయనకొక చక్కెరబొమ్మ కనిపించింది. సరస సంభాషణలు ఆడుతూ ముగ్గులోకి దించింది. ముద్దులు, కౌగిలింతలతో ఆ రాత్రంతా మైమరపించింది. కల పూర్తయ్యేసరికి కంగారుపడుతూ నిద్రలేచిన భూనందనుడికి ఆ సుందరి జాడ కనిపించలేదు. కానీ, ఒంటిపై సంభోగ చిహ్నాలు స్పష్టంగా తెలిశాయి. వాటిని చూసిన రాజు విస్మయం పొందాడు.

'ఆహా! నేను అనుభవించిన సుఖమంతా కేవలం స్వప్నం కాదని, నా ఒంటిపైన ఉన్న చిహ్నాలే చెబుతున్నాయి. ఎవరో దివ్యాంగన నిన్న రాత్రి వచ్చిందనేది నిశ్చయమే! ఆమె సోయగాన్ని నాలుగు ముఖాలున్నవాడు కూడా వర్ణించలేడు. ఆ మొగము, ఆ నవ్వు, ఆ పలువరుస, ఆమె పలికిన నర్మగర్భమైన పలుకులు ఇంకా నాకు కళ్లకు కట్టినట్లే ఉన్నాయి. అటువంటి యువతీమణిని భార్యగా పొందలేనినాడు నాకీ రాజ్యమెందుకు? ఈ రాత్రి మళ్లీ ఆమె కనిపించకపోతే నా ప్రాణాలు నిలవవు' అనుకుంటూ, పగలంతా ఆమె ధ్యానంలోనే గడిపాడు.

ఆ రాత్రి పడకటిల్లు చేరి, అదే పనిగా ధ్యానిస్తూ ఉండటం వల్ల అసలు నిద్రే పట్టలేదు.

'నిద్ర పట్టకుండా కల రాదు కదా! కల రానిదే నిన్నటి